

విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 19 అక్టోబరు 2024 8 పేజీలు

ఉపాధిని దెబ్బతీస్తున్న టెక్నాలజీ

చేతిలో చిన్న ట్రాన్సిస్టర్ రేడియో.... ఘంటసాల మధుర గీతాలను వింటూ కూని రాగాలు తీస్తూ.. పొలాలకు వెళుతూ... సంతోషంగా గడిపే రోజులు... అటువంటి రోజులు నేడు మచ్చుకైనా కానరావు... నేడు ఎలక్ట్రానిక్ విప్లవంతో వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు మార్కెట్లో దర్శనమిస్తున్నాయి.రేడియోలు లేవు... టేపు రికార్డులు కానరాని పరిస్థితి. వాటి మరమ్మతులే జీవనాధారంగా చేసుకున్న టెక్నీషియన్లకు మాత్రం ఇది శాపంగా పరిణమించింది. రేడియో,టీవీ టెక్నీషియన్లకు నేడు టెక్నాలజీ రాకతో ఆదరణ కరువై వారి జీవనం దుర్భరంగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు.

- టీవీ, రేడియో టెక్నీషియన్లకు ఆదరణ కరువు
- దయనీయంగా టెక్నీషియన్ల జీవనం
- ఉపాధి రంగాల్లో ప్రభుత్వం శిక్షణ ఇప్పించాలి
- రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించాలని వేడుకోలు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ఎలక్ట్రానిక్ విప్లవంతో ఒక్కసారిగా ప్రజల జీవన విధానం పూర్తిగా మారిపోయింది. స్మార్ట్ ఫోన్లు, ఎల్.ఈ.డి టీవీలు, మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. దీంతో వినియోగదారులు సాంప్రదాయ వస్తువులు వదిలి నూతన పోకడలకు తెర లేపారు. వివిధ రకాల సైజులు, మోడళ్ళతో పాటు వినియోగదారుడి మనసుకు నచ్చేలా వారి ఇష్టాలకు దగ్గరగా చేస్తుండడంతో పాటు ఎంతో సౌకర్యవంతంగా ఆకర్షణీయంగా ఉండడంతో ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు వినియోగదారులలో కొనుగోలు శక్తి పెరగ డంతో ఎలక్ట్రానిక్ వస్తు వులు సులభంగా ఇళ్లలోకి చేరుకున్నాయి.

ఉపాధిని దెబ్బతీస్తున్న టెక్నాలజీ

టీవీలు, రేడియోలు, రేపు రికార్డులు వంటి సాంప్రదాయ ఎలక్ట్రానిక్ పరికరాలకు కాలం చెల్లడంతో టెక్నీషియన్ల ఉపాధి కష్టంగా మారింది. రోజు రోజుకి టెక్నాలజీ అభివృద్ధితో వీటి మరమ్మతులపైనే జీవనోపాధి కొనసాగిస్తున్న టెక్నీషియన్లకు పని దొరకడమే కష్టంగా మారింది. నాడు రిపేర్లు చేసుకుంటూ మహారాజులా వెలిగిన టెక్నీషియన్లకు నేడు పూట గడవడం కష్టంగా మారింది. ఎల్ఈడి,ఎల్.సి.డి. స్మార్ట్ టీవీలు రంగ ప్రవేశం చేయడంతో.. టీవీలు,స్మార్ట్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో టేపు రికార్డులు మూగబోయాయి. దీనికి తోడు వీటికి సంబంధించిన స్పేర్ పార్ట్స్ లు మార్కెట్లో లభించకపోవడంతో టెక్నీషియన్ల చేతికి పని లేకుండా పోయింది. పని దొరకని రోజు ఉపవాసం చేయాల్సిన కడుదయనీయ ▶మిగతా 2లో..

సాంకేతికతతో మేలైన సేవలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర- భీమవరం: జిల్లాలోని పట్టణాల్లో సాంకేతికతను ఉపయోగించి మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలను అందిపుచ్చుకొని అమలు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణాల్లో మేలైన సర్వీసులను అందించేందుకు ▶మిగతా 2లో..

జన సురక్షలో అర్హులు బీమా తీసుకోవాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో రానున్న మూడు నెలల పాటు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న జన సురక్ష కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ అత్యంత ప్రయోజనదాయకమైన కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలలో నమోదు పొందేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బ్యాంకర్లు, జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం వివరాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలపై ఈ నెల 15 నుంచి 2025 జనవరి 15 వరకు జన సురక్ష పేరిట అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవగాహన, నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకులు, జిల్లా అధికారులను కోరారు. దేశ ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పిస్తూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతీ బీమా యోజన (పీఎంజేజేబీవై)ను, ప్రమాద బీమా భద్రత కల్పిస్తూ ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన (పీఎంఎస్బీవై) పథకాలను ప్రధాన మంత్రి 2015లో ప్రారంభించారని, ఏడాదికి కేవలం 436 రూపాయల ప్రీమియంతో జీవిత భీమా, 20 రూపాయల ప్రీమియంతో ప్రమాద భీమాల క్రింద 2 లక్షల ఇన్సూరెన్స్ కవర్‌ను నమోదు చేసుకున్న వారికి ఈ పథకాలు అందిస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ జీవన్ జ్యోతి భీమా యోజనలో 9 కోట్ల 29 లక్షల మంది, సురక్షా భీమా యోజనలో 32 కోట్ల 7 లక్షల మంది నమోదు పొందారని, అత్యంత ▶మిగతా 2లో..

సంక్షేమ లక్ష్యాలను పూర్తి చేయాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమేవేశపు హాలులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలును అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పేద ప్రజలు, రైతుల సంక్షేమానికి, గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు.ప్రధానమంత్రి ఆవాసయోజన, ఫసల్ భీమా యోజన,పిఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సంసద్ ఆదర్శ్ యోజన,జల్ జీవన్ మిషన్, మాతృత్వ వందన యోజన,బేటీ బచావో,భేటీ పడావో, పరంపరాగత కృషి వికాస యోజన,గ్రామ సడక్ యోజన, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, పిఎం పోషణ అభియాన్ , తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాలు, టాయిలెట్ల ▶మిగతా 2లో..

ప్రజాందోళనతో మద్యం అమ్మకాలు నిలిపివేత

విశాలాంధ్ర-లింగపాలెం: మండల కేంద్రమైన లింగపాలెంలో దళితవాడ సమీపంలో కొత్తగా మంజూరైన బ్రాందీ షాపును పెట్టవద్దంటూ ఈ ప్రాంత ప్రజలు రెండు రోజులుగా చేస్తున్న నిరసనపై ఎక్సైజ్ శాఖ అధికారులు దర్యాప్తు చేశారు.

ఎక్సైజ్ సీఐ అశోక్ ప్రజల అభిప్రా యాలను సేకరించారు. అనంతరం ఈనెల 21 వరకు మద్యం షాపును తెరవ వద్దంటూ యజమానికి ఆదేశాలు ఇచ్చారు. తాము సేకరించిన అభిప్రాయాలను ఉన్నత అధికారు లకు అందిస్తామని, తుది నిర్ణయం వారి నుంచి వస్తుందని ఎక్సైజ్ సీఐ వెల్లడించారు.

మద్యం షాపు వద్దు

తమ ప్రాంతంలో మద్యం షాపు వద్దని ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న దళితవాడ ప్రజలంతా ముక్తకంఠంతో ▶మిగతా 2లో..

భూ వివాదాల పరిష్కారానికి రీసర్వే

విశాలాంధ్ర - లింగపాలెం : రీ సర్వేవల్ల భూముల వివాదాలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ నజీమ్ అన్నారు. గతంలో రీసర్వే జరిగిన గ్రామాలలో పొరపాట్లను

సరిదిద్దేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఈయన తెలిపారు. మల్లేశ్వరంలో రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు రైతులకు పలు సూచనలు చేశారు. భూముల వివాదాలు పరిష్కారమైతే గ్రామాలలో రైతులు ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటారని ఈయన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనిలో భాగంగానే రీసర్వే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామ సభల్లో వచ్చిన ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజం ఏర్పాటు చేద్దాం

విశాలాంధ్ర - ఉండి : బాల్య వివాహరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాల, బాల్య వివాహాలను నిర్మూలించాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి.మేరీ పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు కోలమూరు సెక్టర్ పరిధిలోని

పాములు పర్రు ఆరేడు పెదపుల్లేరు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల నందు బాల్య వివాహాల రహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తాం, బాల్యవివాహాలను నిర్మూలిస్తాం అని అంగన్వాడీలు, ,ఆశా వర్కర్లు, కిషోర్ బాలికలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మేరీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు చేసినా, చేసేందుకు ప్రయత్నించినా అడ్డుకుంటామని పేర్కొన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్,ఆశా వర్కర్లు,కిషోర్ బాలికలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం అనిశెట్టి. శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మండలంలోని

ఆరుతెగలపాడు శ్రీమతి వీరవనేని అన్నపూర్ణమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్టీఆర్ జిల్లా పటమట లోని పరిషత్ హైస్కూల్లో ఈనెల 16, 17 న అండర్ 14, విభాగాలలో 9వ తరగతికి చదువుతున్న కె సుభాష్, అండర్ 17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న వి. నివాస్, బి. సంతోష్, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు శ్రీ సత్య సాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. తర్ఫీదిచ్చిన ఇచ్చిన పిడి పి. లూయిస్ , విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు టి. బి వి శంకర్రావు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ కె. లక్ష్మణరావు అభినందనలు తెలియజేశారు.

బీమా తీసుకోవాలి (1వ పేజీ తరువాయి)

ప్రయోజన దాయకమైన ఈ పథకాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలు మరింత ఎక్కువ సంఖ్యలో చేరి లబ్ధి పొందేలా ప్రజా అవగాహన, చైతన్యం పెంపొందించేందుకు రానున్న 3 నెలల పాటు జన సురక్ష కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ముమ్మరంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు అనుగుణంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో రానున్న మూడు నెలల పాటు జన సురక్షా కార్యక్రమాలను ఉద్యమ స్థాయిలో నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ భీమా పథకాలలో నమోదు పొందేలా చైతన్య పరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన, ఎల్డిఎం ప్రసాద్, హౌసింగ్ పీడీ ఎన్వివి సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రగతి వెలుగులు

విశాలాంధ్ర - పెదపాడు : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం అని డిప్యూటీ తహసీల్దార్ కే సునీత తెలిపారు. శుక్రవారం వేంపాడులో జరిగిన రీ సర్వే గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామాలను భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో గతంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు అన్ని మండలాలలో ఈనెల 30వ తేదీ వరకు గ్రామ సభలలో దరఖాస్తు చేసుకుని పరిష్కారం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారన్నారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలకు రావలసిన పనిలేకుండా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొక్కిరపాడు గ్రామ సర్పంచ్ మరీదు రెడ్డయ్య, మండల సర్వేయర్ పి కోదండరాం, రాంబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిలిపివేత

(1వ పేజీ తరువాయి)

కోరుతున్నారు. దళిత వాడకు దూరంగా మద్యం దుకాణాన్ని పెట్టుకోవాలనేదే వీరి డిమాండ్. ఈ ప్రాంతంలో రెండు దళిత వాడలు ఉన్నాయి. దాదాపు 800 మంది ప్రజలు ఇక్కడ నివసిస్తు న్నారు. ఈ వాడలో మద్యానికి అలవాటు పడి కొందరు అనారోగ్యానికి గురయ్యారు. కొద్దిమంది మద్యం వల్ల అనారోగ్యంతో మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. మద్యం అలవాటు వల్ల ఆర్థికంగా చితికిన కుటుంబాలు ఉన్నాయి. వీటిని అనుభవంలోకి తీసుకొని ఈ ప్రాంతంలో మద్యం షాపుఉంటే దీనికి ఎక్కువగా బానిసలు అవుతారనే భయం వీరిలో నెలకొంది. రోజువారి కూలి పనులు చేసుకునే వారంతా మద్యానికి బానిసలు అయితే తమ కుటుంబాలు వీధిన పడతాయని ఆందోళనతో వీరు ఉన్నారు. ఊరికి దూరంగా ఈ దుకాణాన్ని పెట్టుకోవాలని వీరు రెండు రోజులుగా చేస్తున్న డిమాండ్ పై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి తాత్కాలికంగా దుకాణాన్ని మూయించారు. స్థానికులు మాత్రం ఈ ప్రాంతంలో మద్యం దుకాణాన్ని శాశ్వతంగా పెట్టవద్దని కోరుతున్నారు.

పూర్తి చేయాలి

(1వ పేజీ తరువాయి)

నిర్మాణం, సమగ్ర శిక్ష కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, గ్రామ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మరిన్ని కార్యక్రమాలు వేతనాలు పద్దు కింద చేపట్టి పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని పనులు మంజూరయ్యే అవకాశం ఉందని, అధికారులు ఈ దిశగా కృషిచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ అనురాధ, డిఆర్డిఏ పీడీ విజయరాజు, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల జేడీ హబీబ్ భాష, నెర్రూరాబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శర్మిష్ఠ, డీఈఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు,ఎంఐపి పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, డ్వామా పీడీ కె.వి.సుబ్బారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

మేలైన సేవలు

(1వ పేజీ తరువాయి)

సాంకేతికను ఎలా వినియోగించుకోవచ్చునో ఆలోచింపచేయాలన్నారు. దీనికి ఇతర రాష్ట్రాల్లోని మున్సిపాలిటీల్లో సాంకేతికతను అమలు చేస్తున్న తీరును తెలుసుకొని వాటిలో ఉత్తమంగా ఉన్న వాటిని మన జిల్లాలో అమలు చేయాలని సూచించారు. పట్టణాల్లో స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,పొడి చెత్త,తడి చెత్త వేరు చేసి మాత్రమే చెత్తను సేకరించాలని ఆదేశించారు. పట్టణాల్లో డంపింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందని దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పార్కులలో వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయడంతో పాటు,ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలు, యువత, పెద్దవారు పార్కులను వినియోగించుకునేలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. భీమవరం పట్టణంలో గుర్తించిన 11 పార్కులను వాటికి ఉన్న స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి పట్టణంలో స్వచ్ఛతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భీమవరం కె.రామచంద్ర రెడ్డి,తాడేపల్లిగూడెం ఎం.ఏసుబాబు, తణుకు టి.రామ్‌కుమార్, పాలకొల్లు బి.విజయ సరోహ, నరసాపురం ఎం.అంజయ్య, ఆకివీడు నగర పంచాయతీ జి.కృష్ణమోహన్, భీమవరం మున్సిపల్ డీఈ త్రినాధ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం.శ్రీలక్ష్మి, డి.ఈలు, ఏఈలు,టిపి వోలు,ఏసిటీ లు,ఏవో లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీ (1వ పేజీ తరువాయి)

పరిస్థితి నెలకొంది. పలు కంపెనీలు ఎక్స్ఛేంజి సౌకర్యాలు కల్పిస్తుండడంతో వినియోగ దారులు పాడైపోయిన వస్తువులను రిపేరు చేసేందుకు ఆసక్తి కనబరచడం లేదు. దీంతో వీటి మరమ్మతులనే వృత్తిగా నమ్ముకొని జీవనం సాగించే టెక్నీషియన్లకు నేడు బతుకు వెళ్లదీయడమే కష్టంగా మారింది.దీంతో టెక్నీషియన్లు ఏ రంగంలో రాణించలేక ఉపాధి కోసం ఇతర మార్గాలను ఎంచుకుంటున్నారు.

ప్రభుత్వం పలు ఉపాధి రంగాలలో శిక్షణ ఇవ్వాలి

టెక్నాలజీ రోజుకి కొత్త కొత్త రకాలుగా రావడంతో వైవిధ్యమైన మోడల్ లతో వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు మార్కెట్ను ముంచెత్తుతున్నాయి.

పాత కాలానికి చెందిన రేడియోలు,టేప్ రికార్డులు మరమ్మతులు చేసే టెక్నీషియన్లకు ఉపాధి కష్టమవుతోంది.

ప్రభుత్వం ఇటువంటి వారిని గుర్తించి వారికి పలు ఉపాధి రంగాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు రుణ సౌకర్యం కల్పించి టెక్నీషియన్లకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఆ దిశగా కృషిచేసి టీవీ,రేడియో టెక్నీషియన్లకు జీవనోపాధి కల్పించాలి.

పరిసరాల పరిశుభ్రత పై విస్తృత ప్రచారం నిర్వహించాలి

విశాలాంధ్ర-భీమడోలు: పరిసరాల పరిశుభ్రత పై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ పిలుపు

నిచ్చారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమం స్థానిక సొసైటీ వీధిలో గొల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిణి డాక్టర్ కళ్యాణి మహేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి పి.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్య సిబ్బంది విస్తృతస్థాయి ప్రచారం చెయ్యాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై స్థానికులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేసారు.పలు గృహాలను సందర్శించి దోమలు సంచరించే ప్రాంతాలను, దోమలు నిరోధానికి చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ ఇందిరాదేవి, హెల్త్ అసిస్టెంట్ లు,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణంలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: ఏలూరు పార్లమెంటు పరిధిలో నేషనల్ హైవేస్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్

విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఢిల్లీ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కలిసి నాలుగు సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అందజేశారు. 216ఎ, 365బీజీ, ఎన్ హెచ్ 16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు.లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామా యిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు. చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం, రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తడికలపూడి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- కామవరపుకోట: రాష్ట్రస్థాయి ఫుట్ బాల్,బేస్ బాల్,సాఫ్ట్ బాల్ పోటీలకు తడికలపూడి హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హైస్కూల్ హెచ్ ఎం అంగలూరి సర్వేశ్వరరావు తెలిపారు. దేవరపల్లి మండ లం పల్లంట హై స్కూల్లో జరిగిన ఫుట్ బాల్ అండర్ 14

విభా గంలో మేడూరి పూర్ణ నాగ శివ సాయి,పెదవేగి ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్‌లో జరిగిన సాఫ్ట్ బాల్,బేస్బాల్ పోటీలలో అండర్ 14, అండర్ 17 విభాగంలో దామర్ల కృష్ణ సాయి, మేడూరి పూర్ణ నాగ శివ సాయిలు ఎంపికైనట్లు, అండర్ 17 విభాగంలో సోడిమెళ్ళ రాజశేఖర్, వెన్నెల హేమాంబర వాసులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు మారగాని నరసింహరాజాలను జెడ్పీటీసీ కడిమి రమేష్, సర్పంచ్ రజని,గ్రామ పెద్దలు బొంత వెంకటేశ్వరరావు, బొప్పన అంజయ్య, తూతా లక్ష్మణరావు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పాత రేట్లతోనే లిక్కర్ అమ్మకాలు

చిందేస్తున్న మందుబాబులు

విశాలాంధ్ర-నరసాపురం : మందు దుకాణాలు తెరుచుకున్నాయి. పాత రేట్లకే అమ్మకాలు జరుగుతున్నాయి. మందుబాబులు పాత రేట్ల అమ్మకాలపై చిందేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మందు తక్కువ ధరలకే అందుతాయి అన్న ఆశతో ఉన్న మందుబాబులకు చేదు మిగిలింది. నరసాపురం డివిజన్లో 24 షాపులను లాటరీ పద్ధతిలో అధికారులు భర్తీ చేశారు. పట్టణంలో 5 షాపులు, రూరల్ 9 షాపులు ఏర్పాటు చేశారు. మొగల్తూరు మండలంలో 5, యలమంచిలి మండలంలో 5 షాపులు ఖరార య్యాయి. నరసాపురం పట్టణానికి సంబంధించి 5 షాపుల్లో రెండు షాపుల్లో లిక్కర్ అమ్మకాలు గురువారం ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వంలోని పాత మందు రేట్లు అమ్మకాలు జరగడంతో మందుబాబులకు కిక్కు ఎక్కటం లేదు. దీంతో మందుబాబులు షాపుల ముందు చిందులు వేసి షాపు యజమానులను నిలదీస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన మందు అందుతుందన్న ఆశ మందుబాబులకు నిరాశ మిగిలింది. క్వార్టర్ మందు 99 రూపాయలకే అందిస్తామన్న కూటమి ప్రభుత్వం నోరు మెదపకపోవ డంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 150 రూపాయలు లేనిదే క్వార్టర్ మందు రావడంలేదని వాపోతున్నారు. ఇదే రేటుపై జనవరి వరకు మందు తాగాలి అంటే తమ వల్ల కాదంటూ తలలు పట్టుకొంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుని నాణ్యమైన మందును 99 రూపాయలకే అమ్మాలని మందుబాబులు కోరుతున్నారు.

దాట్ల శ్రీదేవి మెమోరియల్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కాళ్ల : కాళ్లకూరులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ సేవలు అభినందనీయమని ఉండి ఎమ్మెల్యే కను మూరు రఘురామ కృష్ణరాజు అన్నారు. కాళ్లకూరు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి, దంత వైద్య మెగా శిబిరాలను ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో

పలువురు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అన్నట్లుగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ గ్రామంలో ఇంటింటికి ఆర్.ఓ వాటర్‌ను పంపిణీ చేయడంతో పాటు మౌలిక వసతులను కల్పిస్తూ, తనకోసం కాకుండా,ప్రజల కోసం పనిచేస్తున్న దాట్ల వెంకట రామరాజు అభినందనీయుడని పలువురు కొనియాడారు. ఆకివీడు ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి, భీమవరం విష్ణుదంత వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఉచిత కంటి,దంత వైద్యమెగా శిబిరానికి 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి, దంత వైద్యమెగా శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందించేలా కృషి చేస్తున్న దాట్ల శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ దాట్ల వెంకట రామరాజు ను పలువురు వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగేశ్నవెంకట గోపాల కృష్ణంరాజు, గ్రామ సర్పంచ్ సాదు శ్రీదేవి శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ ఇంచార్జి జుత్తిగ నాగరాజు, మాజీ జెడ్పీటీసీ అడ్డాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-చింతలపూడి: తేదేపా చింతలపూడి పట్టణ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు మృతికి సిపిఐ మండల, పట్టణ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. వెంకటేశ్వర రావు అన్ని పార్టీలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారని ఆయన మృతి చింతలపూడి పట్టణానికి తీరనిలోటని, ఆయన పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూ ఐడి పార్టీలో పని చేస్తూ వామపక్ష ఉద్యమాలు జరుగుతున్న సమయంలో పోలీసు వారికి వామపక్ష నాయకులకు వారధిగా పనిచేస్తూ ఉండేవారని తెలిపారు సీపీఐ సీనియర్ నాయకులు ఎం. వసంతరావు, మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్, తొర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు ఎస్ కే జానీ, బి.వజ్రం డి.కృష్ణ, ఎం నాగేశ్వరరావు, ఎస్.కే కాలేషా సంతాపం తెలిపారు.

పర్యాటకం అభివృద్ధికి కార్యాచరణ

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించి కార్యచరణను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంభందిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజం అధికారులతో జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటెన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు.వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా. సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు, మరుగు దొడ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.

సమ్మెను ఉధృతం చేస్తాం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -భీమవరం: క్లాప్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు సమ్మెను విరమించేది లేదని మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావు అన్నారు. తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత పది రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న క్లాప్ డ్రైవర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావును కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి క్లాప్ డ్రైవర్స్ కు జీతాలు ఇవ్వడం లేదని, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ కల్పించాలని, కనీస వేతనం రూ.18.500 ఇవ్వాలని, క్లీన్ అండ్ గ్రీన్ వాహనాల మరమ్మత్తులను ప్రభుత్వం భరించాలని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని, కాంట్రాక్టు కంపెనీ పై మరింత వత్తిడి తెస్తున్నామన్నారు. క్లాప్ డ్రైవర్స్ కు న్యాయం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తమ ఆందోళనలను విరమించి విధుల్లో హాజరుకావాలని అసిస్టెంట్ మున్సిపల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శివ ఆర్.రమణ, దైవ రాజు, బి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు : ఏఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యపడుతుందని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు హితవు పలికారు. శుక్రవారం ఏలూరులోని అమీనాపేట వద్దగల శ్రీ సురేష్ చంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో ఏలూరు పోలీస్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎస్పి సూర్య చంద్రరావు మాట్లాడుతూ నేటి సమాజంలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ వచ్చిన తర్వాత విద్యలో అనేకమైన మార్పులు సంభవించాయని చెప్పారు. 100% మార్కులు వస్తేనే సంపూర్ణమైన విద్యను అభ్యసించినట్లు కాదని 40% మార్కులు వచ్చిన విద్యార్థులలో కూడా ఎక్కువ పరిజ్ఞానం కలిగి ఉంటారనేది విద్యార్థులు గమనించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులు చదివే సమయంలో పోటీ తత్వాన్ని అలవరచుకుంటే అనుకునే లక్ష్యాలు సాధించగలుగుతారన్నారు.

విద్యాభ్యాసం సమయంలో 20 సంవత్సరాలు పాటు ఇష్టపడి చదివితే 80 సంవత్సరాలు పాటు సుఖపడతారనే సత్యాన్ని అందరూ గ్రహించాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థిని, విద్యార్థులు ఎక్కువగా గురువుల వద్దనే కాలం గడుపుతారని అందువల్ల తమ సందేహాలను గురువుల వద్ద నివృత్తి చేసుకొని విద్యను పరిపూర్ణంగా అభ్యసించాలని చెప్పారు.

మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర -భీమవరం: మునిసిపల్ కమిషనర్ కె.రామ చంద్రారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా

ప్రజలకు అవగాహన కల్పించాలని, నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని ప్రోత్సహిస్తున్న షాపులపై కఠినంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశిం చారు. తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలని, డ్రైనేజీల్లో ఎక్కడా చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట ఇంజనీరింగ్, శానిటరీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిలో రైతు, ప్రజా ప్రయోజనకర పనులు

- గ్రామసభలో ఒమేగా రాజు వెల్లడి

విశాలాంధ్ర-ఉండి: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో రైతు,ప్రజలకు, ప్రజ ప్రయోజనకర పనులు చేయటం

జరుగుతుందని ఉపాధి హామీ పథకం మండల టెక్నికల్ అసిస్టెంట్ లంకపల్లి ఒమేగా రాజు అన్నారు. మండల పరిధిలోని యడగండి, ఉణుదురు, గ్రామ సచివాలయ కార్యాలయ వద్ద గ్రామసభలు ఆయా గ్రామాల సర్పంచులు చిన్న కృష్ణమూర్తి, నాగమణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సభలను ఉద్దేశించి ఒమేగా రాజు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను గుర్తించడం వేతనదారులకు పని కల్పించడం జరుగుతుందన్నారు. పనులు ద్వారా కాంపొండెంట్ సుస్థిరస్తులను స్థాపించడం జరుగుతుందన్నారు.రైతులకు ప్రజలకు ఉపయోగపడే పంట,మురుగు కాలువల్లోని పేరుకుపోయిన చెత్త,చెదారం, గుర్రపు డెక్క తూడు ,పిచ్చి మొక్కలను, తొలగించడం వంటి పనులు చేయనున్నట్టు తెలిపారు. హార్టికల్చర్‌కు సంబంధించి పండ్ల తోటలు పెంచుకోవడానికి ఉపాధి పథకం ద్వారా రైతులకు పని కల్పించడం, పశువుల షెడ్లు మేకల షెడ్లు గొర్రెల షెడ్లు నిర్మించుకోవడానికి ఉపాధి పనులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు ఉపాధి కూలీలు, మేట్లు, గ్రామ పెద్దలు సన్న, చిన్న కారు రైతులు, పాల్గొన్నారు.

యువజన ఉత్సవాలలో ట్రిబుల్ ఐటీ విద్యార్థుల విజయం

విశాలాంధ్ర -నూజివీడు : ఏలూరు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల లో నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు పలు విభాగాల్లో విజయం సాధించారు. జానపద గీతం విభాగంలో ప్రశాంత్ బృందం

మొదటి స్థానంలో నిలిచింది. జానపద గీతం సోలో కళ్యాణ్ మొదటి స్థానంలో, జానపద గీతం నవ్య శ్రీ బృందం మూడవ స్థానం, జానపద గీతం సోలో ప్రశాంత్ రెండవ స్థానంలోనూ, వక్తృత్వ పోటీలలో పద్మజ మూడవ స్థానంలో విజయం సాధించారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనేందుకు అర్హత సంపాదించారని పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మంగళగిరి శ్రీధర్ తెలియజేశారు. విజయం సాధించిన విద్యార్థులను నూజివీడు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, పరిపాలన అధికారి బి. లక్ష్మణరావు, డీన్ అకాడమిక్స్ రత్నాకర్ అభినందనలు తెలియజేశారు.

ఆదివాసీల అరణ్యరోదన పాలకులకు పట్టదా...!

-చీకట్లో మగ్గుతున్న అడవి బిడ్డలు

-ప్రభుత్వం స్పందించాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర-కుక్కునూరు: అడవి బిడ్డల బతుకులు చీకట్లో మగ్గుతున్నాయని ఆదివాసీల అరణ్య రోదన ప్రభుత్వానికి,పాలకులకు పట్టదా అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ప్రశ్నించారు. కుక్కునూరు మండలంలోని బరపటి నగర్‌లో శుక్రవారం శాఖ కార్యదర్శి సోడే నాగేష్ అధ్యక్షతన శాఖా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణచైతన్య మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఆదివాసీలు దుర్భర పరిస్థితుల్లో బతుకులు నెట్టుకొట్టుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆదివాసీల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలకు వెళ్లటానికి రహదారులు లేవని ఆదివాసీలకు కాలి బాటలే శరణ్యం అని పేర్కొన్నారు.

ఆదివాసీలకు వైద్యం కూడా నామ మాత్రంగా అందిస్తున్నారని నేటికీ గర్భిణులను పురిటి కోసం ఆసుపత్రులకు డోలిల్లోనే తీసుకెళ్తున్నారంటే పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పిల్లలు చదువుకోవడానికి కూడా సరైన వసతులు లేక పాకల్లోనే చదువులు సాగిస్తున్నారన్నారు. పలు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక అడవి బిడ్డలు అంధకారంలో మగ్గుతున్నారని, అడవి జంతువులు,విష సర్పాల భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకులు స్పందించి ఆదివాసీ గ్రామాల్ని అభివృద్ధి చేసి, మౌళిక వసతులు కల్పించాలని కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, జంగారెడ్డి గూడెం మండల కార్యదర్శి రమణ రాజు, మండల కార్యవర్గ సభ్యులు మర్రిపల్లి రమణయ్య, పళ్లాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వద్దంటూ మహిళల ధర్నా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయవద్దు అంటూ కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మహిళలు పోలవరం ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మహిళలు మాట్లాడుతూ మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో కన్నాపురం రోడ్డులోని అపోలో పాఠశాల, ఆసుపత్రి, చర్చ్, ఉన్న ప్రాంతంలో ప్రధాన రహదారిని అనుకుని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తున్నారని, మద్యం దుకాణం ఏర్పాటు చేసే సమీప ప్రాంతాలలో అనేక కుటుంబాల వారు నివసిస్తున్నారని, నూతన మద్యం పాలసీకి విరుద్ధంగా మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నారని, వెంటనే నిలుపుదల చేయాలని మహిళలు ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బండివారిగూడెం సర్పంచ్ నాళం టిరీషా తెలిపారు.

బండివారిగూడెం పంచాయితీలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీతంపేట నుండి గంగినీడుపాలెం కు 600 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 30 లక్షలు ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు కావడం తో సర్పంచ్ నాళం టిరీషా కాశీ దంపతులు సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ పై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - పాలకోడేరు: పాలకోడేరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారి వి. రెడ్డయ్య ఒక ప్రకటన తెలియజేశారు. ఈ ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపులు ఈనెల 22 నుంచి 25 వరకు ప్రవహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డు పొంది పది సంవత్సరాలు పూర్తి అయ్యి ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆధార్ అప్డేట్ తీయించుకొని వారు ఈ క్యాంపులలో 100% ఆధార్ బయోమెట్రిక్ మరియు డాక్యు మెంట్ అప్డేట్ లను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పథకముల లబ్దిదారులకు, స్వయం సహాయక సంఘములలోని మహిళలు విధిగా ఈ ఆధార్ క్యాంపులలో ఆధార్ అప్డేట్ చేయించుకునేలా చర్య తీసుకోవాల్సిందిగా అందరూ పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 0-5 పిల్లలు మరియు 6-19 విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ పొందు విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-భీమవరం: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ ప్రీమియం నెస్‌ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుందన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఇటీవలే పరిచయం చేసిన తర్వాత అర్బన్ క్రూయిజర్ టైజర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 1.0 లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో ఇది లభిస్తుందన్నారు. సమీప డీలర్ షిప్ లో గాని, ఆన్ లైన్ లో గాని బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

నిర్వాసిత సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : అనేక ఏళ్లుగా నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు గోదావరి వరదల వలన ఎంతో నష్టం చేకూరిందన్నారు. అరకొర సాయంతో ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపులో భాగంగా పునరావాసం కల్పించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సరైన చర్య కాదన్నారు. పూర్తి ప్యాకేజీలు అందించి పునరావస కేంద్రాలకు పంపించమని పదేపదే వేడుకుంటున్నా నాంచుడు ధోరణి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం త్వరితగతిన పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు, ముత్యాలు, ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

71.47 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-నరసాపురం: నరసాపురం పట్టణం పిల్లి పేటలో జరిగిన దొంగతనం కేసులో నిందితుని అరెస్టు చేసి అతని వద్ద నుండి 71.47 గ్రాముల బంగారం, ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎ.ఎస్.పి. గోపాలకృష్ణ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పిల్లిపేటలో నివాసముంటున్న రవ్వ ఉమామహేశ్వరి ఉద్యోగ నిర్వహణలో భాగంగా ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్ళింది. ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన నిందితుడు మండేల నాగ భాస్కరరావు ఈనెల 1వతేదీ రాత్రి ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. చోరీలో 122 గ్రాముల బంగారు ఆభరణాలు, 100 గ్రాములు వెండి ఆభరణాలు దొంగతనానికి పాల్పడినట్లు ఎ.ఎస్.పి తెలిపారు. స్టేషన్ పేట వైయస్సార్ విగ్రహం వద్ద నిందితుని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని బృంద సభ్యులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టి నిందితున్ని అరెస్ట్ చేశారని సిబ్బందిని అభినందించారు. ఈ కేసు చేదించిన బృందానికి అవార్డులు, కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిఐ యాదగిరి, పట్టణ ఎస్సైలు ముత్యాలరావు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్లు, ఫ్లెక్సీలు నిషేధం

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం పట్టణ పరిధిలోని పబ్లిక్ ప్రదేశాల్లో ఎలెక్ట్రికల్ పోల్స్, టెలిఫోన్ పోల్స్, డివైడర్లు, ప్రభుత్వ ప్రహరీ గోడలు, రైల్ ఓవర్ బ్రిడ్జి పై మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఎటువంటి పోస్టర్స్, బేనర్లు, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం నిషేధించినట్టు మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని అతిక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని, రెండు లక్షల రూపాయలు వరకు పెనాల్టీ విధిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

విద్యార్థులే... సాంకేతిక సారథులు

- ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: విద్యార్థులే సాంకేతిక సారథులని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లో టెక్రియా 2కె24 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ పురోభివృద్ధిలో పరిశోధన, అభివృద్ధి పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. వినూత్న ఆలోచనలు అంకురించడానికి విద్యాలయాలు చక్కటి వేదికలని, విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలను పరిశోధనలుగా మలిచి దేశం గర్వించే ఆవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలని సూచించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్కే శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక బాధితులుగా కాకుండా సాంకేతిక యోధులుగా నిలిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పరిశోధనలు చేపట్టాలన్నారు. కొలువుల సాధనకు సాంకేతిక నైపుణ్యాలే కీలకమని తెలిపారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆకట్టుకున్న ఇస్రో మొబైల్ వాహనం

నిట్ ప్రాంగణంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటుచేసిన సతీష్ ధావన్‌స్పేస్ సెంటర్ (ఇస్రో)కి చెందిన మొబైల్ వాహనాన్ని డీన్‌లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ ప్రారంభించారు. సోలార్ శాటిలైట్ వెహికల్, జియో స్టేషనరీ శాటిలైట్ వెహికల్, రాకెట్, ఆర్యభట్ట శాటిలైట్, శాటిలైట్ డీప్ స్పేస్ యాంటీనా వంటి పరికరాల నమూనా లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కురుమయ్య, వీరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ వాహనాన్ని ఏర్పాటుచేసామని తెలిపారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - గణపవరం: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని గణపవరం తహసిల్దార్ వై కె వి అప్పారావు అన్నారు.

శుక్రవారం గణపవరం మండలం వెలగపల్లి గ్రామంలో గ్రామసభ కార్యక్రమంలో బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం బాల్యవివాహాలు నిర్మూలించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ గణపవరం సెక్టర్ సూపర్వైజర్ పి. తులసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకుండా బాల్య వివాహాలు చేస్తే వరుడుకు ఏడు సంవత్సరాలు తల్లితండ్రులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గ్రామపంచాయతీ సెక్రటరీ వీఆర్వో అంగన్వాడి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే రైతు ప్రభుత్వం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం: గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారానికి ప్రజల వద్దకే రైతు ప్రభుత్వం అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ అన్నారు. మండలంలో కూనవరం గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సు ద్వారా ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఇది సువర్ణావకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ భూ సమస్యలను గత ప్రభుత్వంలో జరిగిన భూ దోపిడి, 22ఏ అక్రమాలు, రికార్డులు తారుమారు, అడంగల్ లోపాలు, ఏ వన్ రిజిస్టర్ లోపాలు, ఈ నామ్ అండ్ జిరాయితీ భూములు అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్, సరిహద్దు వివాదాలు లేక ఏ ఇతర భూ సమస్యలను ఉన్న రెవెన్యూ సదస్సులో పాల్గొన్నున్న తహసిల్దార్, రెవెన్యూ అధికారుల అర్జీ సమర్పించి పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డియే కూటమి పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుక

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ నాయకులు, అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వెండి కిరీటం, వెండిదండ, శాలువాతో నెహ్రూని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు, ఎల్లపు దొరబాబు, మాదారపు వీరబాబు, ఉలిసి బిరాజు, మరిసే రామకృష్ణ, గంధం ప్రభాకర్, కుంచే కోటి, కర్లాకుల సూరిబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, గోకేడ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపీడీఓగా రాంబాబు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండల నూతన ఎంపీడీఓగా డి రాంబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓకు ఏఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కార్యలయ సిబ్బందితో కలిసి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఇటీవల బదిలీల్లో భాగంగా రాజోలు ఎంపీడీవోగా పనిచేసిన నిమ్మగడ్డ బాలాజీ మలికిపురం మండలం బదిలీ అయ్యారు. రాజమండ్రిలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు రాజోలు ఎంపీడీఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరి సహకారంతో రాజోలు మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన సేవలు అందచేస్తానని తెలిపారు.

అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే నానాజీ

విశాలాంధ్ర - కాకినాడ : అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గంగనాపల్లి, చీడిగ, ఇంద్రపాలెం గ్రామాల్లో రూ.2.10 కోట్ల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న అనేక సిమ్మెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కనెక్టింగ్ లింక్ రోడ్ల నిర్మాణ పనులకు కూటమి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస బాబా, శిరంగి శ్రీనివాసరావు, తడాల అబ్బు, మహేష్ కుమార్, పితాని అప్పన్న, వాసంశెట్టి అంజిబాబు, కొజు నెహ్రూ, మాసుమేను గంగయ్యలతో కలిసి భూమి పూజా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 22న నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు రూ.12.36 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామాల్లో జరుగుతోన్న పనుల్లో

ప్రజాభాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ కరప మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, గంగనాపల్లి సర్పంచ్ గీసాల మహాలక్ష్మి, ఎంపీడీవో పసుపులేటి సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు కే శ్రీనివాసరావు, గోవిందరాజులు, శివ ప్రసాద్, నాయకులు ముమ్మిడి రాధాకృష్ణ, పాండ్రంకి రాజు, పెంకే గోవిందు, గుత్తుల చిన్ని, దొమ్మేటి వెంకటరమణ, పండూరు జయకృష్ణ, సరిదే నాగ హరినాథ్ తదితరులు ఉన్నారు.

ప్రపంచాన్ని శాసించే దిశగా భారత్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం, అనపర్తి : ప్రపంచాన్ని శాసించే దిశగా భారతదేశం ముందుకెళు ్న్న తరుణంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీని బలపర్చాలనే ఆలోచన ప్రజల్లో కలిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి, ప్రయోగరాజ్ ఎమ్మెల్యే సిద్ధార్థ నాథ్‌సింగ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన బిజెపి సభ్యత్వాల రివ్యూ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ

కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం శివరామకృష్ణం రాజు, గంగిరెడ్డి పవన్ రెడ్డి సత్యనారాయణ సాయిరాం, బుల్లి రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టీయూకే యూనివర్సిటీ 10వ స్పోర్ట్స్ కౌన్సిల్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం వీసీ కాన్ఫరెన్స్ హాలులో జెఎన్‌టియుకె యూనివర్శిటీ 10వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్, ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా వైస్ ఛైర్మన్ & రెక్టార్ ప్రొ కెవి రమణ, ట్రెజరర్ & ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్, స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ డా జి శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించి 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన నివేదికను, చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీ తరపున 2024-2025 విద్యాసంవత్సరంలో ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి ఉత్తమ ప్రతిభ కనబర్చేలా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలోని ప్రతిపాదిత అజెండాలోని అంశాలపై 2024-2025 విద్యా సంవత్సరానికి సమర్పించిన బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి తగు చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు డిపిఏ ప్రొ జి యేసురత్నం, డిపిపి ప్రొ బి బాలకృష్ణ, డిఇ ప్రొ జి

పద్మజారాణి, ఐఓడబ్ల్యు&జి డైరెక్టర్ ప్రొ యువి రత్నకుమారి, సిఇ (పిజి) ప్రొ డి హరిత, ఆంధ్రా యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ ఎన్ విజయ్ మోహన్, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ (సూరంపాలెం) ప్రిన్సిపాల్ డా శ్రీనివాసరెడ్డి, విజయ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (విజయవాడ) ప్రిన్సిపాల్ డా కె పద్మలత, యుసిఐఇఎన్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ సెక్రెటరీ డా జిపి రాజు, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ (భీమవరం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా పి సత్య నారా టయణ రాజు, లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా ఎన్‌వి రాజ్‌కుమార్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (చీరాల) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ (తాడేపల్లిగూడెం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె లావణ్య, ఫిజికల్ డైరెక్టర్లుపాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర, కడియం : మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి కూటమి ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. కడియం మండల కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం వివోఎలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వివోఏలు స్వయం సహాయక సంఘాల మహిళలకు పారిశ్రామిక విధానంపై అవగాహన కల్పించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలన్నారు. రుణాలను సకాలం లో చెల్లించే విధంగా వివోఏలు బాధ్యత వహించాలన్నారు.

కడియం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఆర్ సుభాష్, జేగురుపాడు కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్, డి ఆర్ పి మాధవి, డి పి ఎం హేమంత్, ఎ పి యం అప్పలకొండ, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రామనారాయణరెడ్డికి ఆహ్వానం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికు వెంకన్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన శుభ పత్రికను అందజేసిన దేవస్థానం ఈఓ యన్ ఎస్ చక్రధర్ రావు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం మండలం పరిధిలోని వాడపల్లి గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 నుంచి 29 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు రావాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిను శుక్రవారం గొల్లపూడి కార్యాలయంలో ఆయన్ని ఉప కమిషనర్ వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి. యన్ సూర్య చక్రధర్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి వెంకన్న బ్రహ్మోత్సావాల ఆహ్వాన పత్రికతో ఆహ్వానించారు. దేవస్థానంలో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలు గురించి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికు ఈఓ యన్ఎస్ చక్రధర్ రావు వివరించారు.

స్వచ్ఛభారత్‌లో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు పురస్కారం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఇటీవల కాలంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛతా హీ సేవా, స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాలకు రైల్వే శాఖ అవార్డును అందజేసింది. ఈ మేరకు రైల్వే డిఆర్ఎం చేతులమీదుగా విజయవాడలో ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను శుక్రవారం స్థానిక స్టేషన్ చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కల్యాణి అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం సాధించిన చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కల్యాణిని, స్టేషన్ మేనేజర్ రమేష్‌కు స్టేషన్ పరిధిలోని అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

నిరుద్యోగ భృతి అమలు చేశాకే పట్టభద్రుల ఓట్లు అడగాలి : కాంగ్రెస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ఎన్నికల ముందు నిరుద్యోగ యువత ఓట్లను ఆకర్షించేందుకు గెలిస్తే నిరుద్యోగ భృతి అందజేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయం మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ విమర్శించారు. ఇటీవల కూటమి పార్టీల నాయకులంతా కలిసి రాజమండ్రి నగరంలోని సమావేశం నిర్వహించుకుని జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తామని దేమా వ్యక్తం చేయడం పట్ల నిప్పులు చెరిగారు. నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిలువునా ముంచిన కూటమి పార్టీలు ఏ మొహం పెట్టుకొని పట్టభద్రుల ఓట్లు అడుగుతారని తీవ్రస్థాయిలో విమర్శించారు. నిజంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల హామీలు అమలు చేయాలన్నారు. పట్టభద్రులంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఎల్ఐసీ ఏజెంట్లు ధర్నా

విశాలాంధ్ర – పెద్దాపురం : స్థానిక ఎల్ఎస్ఐసి కార్యాలయం వద్ద ఎల్ఐసీ పాలసీల్లో ఏజెంట్ల కమిషన్ల కోతపై నిరసనగా శుక్రవారం కార్యాలయ పరిధిలోని ఎల్ఎస్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఎల్ఐసీ ఏజెంట్ల అధ్యక్షుడు అప్పాన నాగేశ్వరరావు, సెక్రటరీ గొండేల జగదీశ్వరరావు. సహాయ కార్యదర్శి వాసంశెట్టి గంగ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు ప్రీమియం రెండు లక్షల పెంచడం వల్ల సన్న, చిన్న కారు రైతులు ప్రీమియం తట్టుకునే అవకాశం లేదన్నారు. అటువంటి సమయంలో ప్రీమియం రేట్లు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎవిఎస్ఆర్ శాస్త్రీ, గౌరీపతిరావు, గోరింట అబ్బులు, పడాల దుర్గాప్రసాద్, కుసుమంచి కృష్ణంరాజు, బోయిన వెంకటరమణ, వీవీఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్య పోటీలో భువనప్రియకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర – అనపర్తి : జిల్లా సమగ్ర శిక్ష పిఎం శ్రీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో భాగంగా నృత్య విభాగంలో ఎన్ భువనప్రియ జిల్లాలో ప్రథమ స్థానం సాధించింది. విద్య వైభవ్ విభాగంలో స్థానిక గరల్స్ హై స్కూల్ విద్యార్థినీ భువనప్రియ (9 వ తరగతి) ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె కళ్యాణి తెలిపారు. భువనప్రియను విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరించిన ఆర్ సరిత, ఎస్ సూర్యనారాయణ రెడ్డి, వైబిఎస్ ఆచార్యలును ప్రధానోపాధ్యాయులు కళ్యాణి, హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నల్లమిల్లి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

'పలుకు' స్వచ్ఛంద సంస్థకు విరాళం

విశాలాంధ్ర– కడియం : మానవసేవయే మాధవ సేవ అని, మానవులకు సేవ చేసే స్థితిలో తాను ఉండడం ఆ దేవుడు తనకు ఇచ్చిన అదృష్టమని, కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన ప్రముఖ నర్సరీ అధినేత, గుప్తదాత, టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. రాజమహేంద్రవరం స్వరాజ్ నగర్లో సంకల్పం సర్వీస్ ఆర్గనైజేషన్ 'పలుకు' స్వచ్ఛంద సంస్థను శుక్రవారం ఉదయం ఆయన, తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సంస్థలో ఉన్న మూగ చెవిటి విద్యార్థులను చూసి, చలించిన విష్ణు చక్రవర్తి రాజాజేశ్వరి దంపతులు, 'పలుకు' సంస్థకు రూ.51,116ల టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ తరపున విరాళం అందించారు.చెక్కును 'పలుకు' సంస్థ అధ్యక్షులు జీవీవీ సత్యనారాయణకు అందజేసి, భవిష్యత్తులో కూడా సంస్థ కు తన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. తాడాల విష్ణు చక్రవర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రావూరి భరద్వాజ వర్ధంతి

విశాలాంధ్ర – అమలాపురం : అమలాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో సంఘ సభ్యులచే దివంగత జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘ సభ్యులు నివాళులర్పించారు. అధ్యక్షులు దేవాదుల మాట్లాడుతూ స్వర్గీయ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ కృష్ణా జిల్లాలో అతి సామాన్య కుటుంబంలో జన్మించిన రావూరి కేవలం ఏడవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారని, చిన్ననాటి నుండి పేదరికంతోఎన్నో ఇబ్బందులు పడుతూ సాహిత్యంతో ముక్కువతో రచనా రంగం చేపట్టారని, ఆకాశవాణిలో, పాత్రికేయ రంగంలో పనిచేశారని, భారతదేశంలో తెలుగులో జ్ఞానపీఠ అవార్డులు పొందిన వారిలో ముగ్గురు అని మొదటగా విశ్వనాథ సత్యనారాయణ ద్వితీయంగా డాక్టర్ సి నారాయణరెడ్డి తృతీయ భాగంగా భరద్వాజని, పాకుడు రాళ్ళు నవల రచయితగా జ్ఞానపీఠ అవార్డు వచ్చినదని, పాకుడు రాళ్లు అంటే చిత్ర పరిశ్రమలో తెర వెనుక ఉండే నటీనటుల సాంకేతిక కార్మిక శ్రమ జీవుల యొక్క పాకుడు రాళ్ల రచనలో వ్రాశారన్నారు. ఈయనకు అవార్డులు గోపీచంద్, రాష్ట్ర సాహిత్య అవార్డు, కేంద్ర సాహిత్య అవార్డులు, సాహిత్య రంగంలోనే రచయితగా జ్ఞానపీఠ అవార్డు పొందడం, ఈయన రచనలు నేటికి చిరస్థాయిగా నిలిచినవని, నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, రావూరి భరద్వాజ తెలుగు ముద్దుబిడ్డని, తెలుగు వెలుగని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, కొనుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీ రావు, కముజు సుందరరావు, కుడిపూడి గోపాలకృష్ణ, ముస్కురి ఏసుబాబు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర – అమలాపురం : అమలాపురం పురపాలక సంఘంలో మునిసిపల్ క్యాబ్ డ్రైవర్ల నిరసన వ్యక్తం చేశారు. గడచిన 3 నెలలుగా జీతాలు చెల్లింపులు నిలిచిపోయాయి. ఆటో టిప్పర్ డ్రైవర్ వేతనాలు ఆగిపోయిన కారణంగా డ్రైవర్లు తమ బైక్లకు ఆయిల్ నింపుకొని డ్యూటీకి హాజరు కాలేని పరిస్థితి. కాలే కడుపుతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఏఐటీయూసీ జిల్లా నాయకులు కామ్రేడ్ కె సత్తిబాబు అభినందించారు. అదేవిధంగా మునిసిపల్ ఆటో టిప్పర్ కాంట్రాక్టరు స్వయంభు సంస్థ రాష్ట్ర స్థాయి ఆర్గనైజర్తో కె సత్తిబాబు మాట్లాడారు. సత్తి బాబు ప్రతిపాదన పైన కాంట్రాక్టు సంస్థ ప్రతినిధి ఆదివారం స్వయంగా వచ్చి అమలాపురం పురపాలక సంఘం అధికారి కమీషనర్, పాలక మండలి చైర్మన్ సమీక్షలో ఆటో టిప్పర్ డ్రైవర్ వేతనాలు, అలవెన్సులు చెల్లింపులు విషయం పైన ఖచ్చితంగా విధివిధానాలు తెలిపి కార్మికులకు భరోసా ఇచ్చే పద్ధతి మాట్లాడుటకు రావాలని రాష్ట్ర ఆర్గనైజర్ను సత్తిబాబు కోరారు. దానికి అనుగుణంగా ఆదివారం అమలాపురం పురపాలక సంఘం సంస్థకు రానున్నారని. ఈ సమావేశానికి సంస్థ ప్రతినిధి, చైర్మన్, కమీషనర్ ఏఐటీయూసీ నాయకుడు సత్తిబాబు, డ్రైవర్ సంఘం నాయకులు, అరుణ కుమార్, మురళిలు కూడా పాల్గొనున్నారు. సంస్థ ప్రతినిధితో చర్చలు ఆధారంగా డ్రైవర్స్ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కొని ముందుకు పోతామని మాకు ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు పూర్తి స్థాయి మద్దతు కోరుతామని. తద్వారా పురపాలక సంఘం పై పెద్ద ఎత్తున వత్తిడి తీసుకు వస్తామని అరుణకుమార్ మురళిలు తెలిపారు.

ఎమ్మెల్యే నెహ్రూ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – జగ్గంపేట : నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ కాకినాడ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామ దేవత శ్రీ రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో నెహ్రూకు జిల్లాలోని నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు వరపుల సత్యప్రభ, పంతం నానాజీ, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం, చైతన్య రాజు, గన్ని కృష్ణ, నిమ్మకాయల రంగనాథ్, రాజా సూరిబాబు రాజు, రాజోలు మాజీ జడ్పీటిసి సాయిబాబా రాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస చార్యులు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, సుంకర తిరుమల కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై నెహ్రూకు పుస్తకాలు, పెన్నులతో శుభాకాంక్షలు తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్ మాత్రం ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి కిరీటం, వెండి దండ, శాలువాతో నెహ్రూను సత్కరించారు.నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ అధినేత రాజు అతని స్నేహితులు సహకారంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండలంలోని గొల్లలగుంట హైస్కూల్ ఆవరణంలో గ్రామ టీడీపీ నాయకులు అధ్వర్యంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.

మురళి రాజును మర్యాదపూర్వకంగా కలిసిన యనమల కృష్ణుడు

విశాలాంధ్ర – ప్రత్తిపాడు : వైసీపీలో చేరిన ముదునూరి మురళీ కృష్ణంరాజును తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వైసీపీ నేత యనమల కృష్ణుడు మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్ సమక్షంలో చేరిన మురళీ కృష్ణం రాజును అభినందిం చారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ మురళీ కృష్ణంరాజు టీడీపీ పార్టీలో అమలాపురం నియోజకవర్గ పరిశీల కులుగా పని చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా రన్నారు. టిడిపికి రాజీనామా చేసి వైసీపీలో చేరడం శుభ పరిణామం అన్నారు. మురళీ కృష్ణంరాజు వైసీపీ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో వైసీపీకి బలం చేకూర్తుందన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సుబ్బా రావుతో కలిసి పార్టీని బలోపేతం చేయాలని కృష్ణంరాజుకు పిలుపు నిచ్చారు. వైసీపీ నాయకులు పోల్నాటి శేషగిరిరావు, దడాల సతీష్, కొండపల్లి అప్పారావు పాల్గొన్నారు.

మునగాకు పోషకాలపై అవగాహన

విశాలాంధ్ర – జగ్గంపేట : మునగాకు ద్వారా లభించే పోషకాలపై శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కల్పించారు. జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ ఆదేశాల మేరకు రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ ఆధ్వర్యంలో ప్రతీ అంగన్వాడీ సెంటర్లలో మునగాకు ఉపయోగాలపై అవగాహన కల్పిస్తున్నారు. మునగాకుతో రక్తహీనత రాకుండా ఉంటుందని, కంటి చూపుకు ఉపయోగపడుతుందని తల్లులకు తెలియజేశారు. అలాగే ధనియాలు వలన మనలో ఉన్న రుగ్మతలు తొలగుతాయని తెలియజేసి, తయారు చేసుకునే విధానం గురించి తల్లులకు వివరించారు.

21న జాబ్మేళా

విశాలాంధ్ర – కాకినాడ : 'వికాస' ఆధ్వర్యంలో ఈనెల 21న సోమవారం 'వికాస' కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడలో 'జాబ్మేళా' నిర్వహిస్తున్నారు. ఈ జాబ్మేళాలో అకౌంటింగ్ ఉద్యోగానికి బి కామ్, ఎం కామ్, ఎం బిఎ ఉత్తీర్ణులైన ఫ్రెషర్స్, 2 సం. ఎక్స్పీరియన్స్వారు, టాలీ, అకౌంటింగ్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో అవగాహన ఉన్నవారు అర్హులు. విజయవర్మ & కో కంపెనీలో ఆఫీస్ అకౌంట్స్, కంప్యూటర్ ఆపరేటర్, ఫ్రంట్ఆఫీస్ ఇన్ఛార్జి, సూపర్వైజర్, బజాజ్ కాపిటల్లో ఫైనాన్షియల్ అడ్వయిజర్, సర్వే డిపార్ట్మెంట్, టెలికాలర్, రిప్యూటెడ్ ఫార్మాకంపెనీలో టెక్నీషియన్, కెమిస్ట్, ఐసాన్ ఎక్స్పీరియన్సెస్లో టెలిసేల్స్ రిప్రెజెంటేటివ్, ఇసుజు మోటార్స్, పానాసోనిక్, డిఎస్సి అండ్ ఇండో ఎంఐఎం కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి టెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అబ్యర్ధులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 నుండి రూ.20,000 వరకు జీతం+ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుం ది. ఆసక్తి గల అభ్యర్థులందరూ 21న సోమవారం 'వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ' వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 7799376111, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. వికాసజాబ్స్. కాం సంప్రదించవలెను.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – పెద్దాపురం : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, ఛండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూతన వరి రకాలపై శాస్త్రవేత్తలు పరిశీలన

విశాలాంధ్ర– కడియం : కడియం మండలం, జేగురుపాడు గ్రామంలో రైతు కమతాలలో వేసిన నూతన వరిరకాల ఎదుగుదల, దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయనీ, రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాసు తెలిపారు. ఈ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సార్వాలో సాగుచేస్తున్న వరి నూతన రకాలైన బిపిటి 2841 (బ్లాక్ రైస్) రకం పంట చేనుపై పడకుండా, ఎండాకు తెగులు, సుడిదోమ లేకుండా, కంకి నిండా గింజలతో, ఆశాజనకమైన దిగుబడినిస్తున్నదనీ, పంట కోత ప్రయోగంలో ఎకరాకు సార్వాలో 37 బస్తాలు (75 కిలోలు) ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాత్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు, డాక్టర్ మానుకాండ శ్రీనివాస్, కడియం మండల వ్యవసాయ అధికారి కె ద్వారకాదేవి, పి సుధీర్ కుమార్, పి కోటేశ్వర రావు, పాతూరి వెంకట్రావు చౌదరి, బొడ్డు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే సభలు సద్వినియోగం

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన రీ సర్వే సభలను సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని దేవరపల్లి తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి పేర్కొన్నారు దేవరపల్లి మండలం కొండ గూడెంలో శుక్రవారం రి సర్వే సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేవర పల్లి మండ లంలో రీ సర్వే అయిన గ్రామాలలో గ్రామసభలు పెడుతున్నామని ఆమె తెలిపారు. కొండగూడెం సభలో ప్రజల నుండి ఏడు ఫిర్యాదులు వచ్చాయని పార్టీలో ఆర్ఓఆర్ కు సంబంధించి మూడు రీసెర్వే కి సంబంధించి నాలుగు ఫిర్యాదులు వచ్చాయని అన్నారు ఈ సమావేశంలో కొండగూడెం గ్రామానికి సంబంధించిన రైతులు గ్రామ ప్రముఖులు తమ సమస్యలను వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటేశ్వ రరావు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్ పరిశీలన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నగరపంచాయతీలో శుక్రవారం పిసిపిఎన్‌డి యాక్ట్‌లో భాగంగా నిరంతర నిఘా పర్యవేక్షణలో భాగంగా ఆరోగ్యశాఖ అధికారులు అనేక ఆసుపత్రులను తనిఖీలు చేశారు. పెద్దాపురం డివిజన్‌లో స్థానిక అమ్మ హాస్పిటల్‌ను డిప్యూటీ డిఎం హెచ్ఒ పి సరిత, ఆరోగ్య శాఖ అధికారులు సందర్శిం చారు. ఆసుపత్రిలో గల స్కానింగ్ మెషిన్‌ను, రికార్డులను క్షుణ్ణంగా పరిశిలించి, ఆన్‌లైన్ ఫారం ఎఫ్ అప్లోడ్ చేసే విధానంకు సంబంధించి సిబ్బందికి తగు సూచనలు జారీచేశారు. ఈ నేపథ్యంలో అమ్మ హాస్పిటల్ యాజమాన్యం యాడింగ్ అఫ్ మెషిన్ కై దరఖాస్తు చేసుకోవడంతో ఆ దరఖాస్తు యొక్క స్థితిని ఉప జిల్లా స్థాయి, జిల్లా స్థాయి సమావేశంలో నిర్ణయించిన తదుపరి సదరు యాజమాన్యం వారికీ మెషిన్ యాడింగ్‌కు సంబంధించిన పత్రాలు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ పి సరిత తెలిపారు. అనంతరం జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిఘా ఉంటుందని ఆమె తెలిపారు.

సమస్యలను దశల వారీగా పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - అమలాపురం : జాతీయ రహదారి 216, మరియు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటు మూలంగా ఉత్పన్నమైన క్లెయిమ్స్ అభ్యంతరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా పరిష్కరించు కుంటూ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్‌లో జాతీయ రహదారులు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి జాతీయ రహదారి రైల్వేలైన్ అలైన్మెంట్ సమస్యలపై సంప్రదింపులు, భూసేకరణ స్థితిగతులు, సర్వే నివేదికలు, మ్యాపులు అలైన్మెంట్ అభ్యంతరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు రోడ్డు మార్గాలు ఆలైన్మెంట్లో భూములు గృహాలు కోల్పోయిన నిర్వాసితులు అభ్యంతరాలను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తూ పురోగతి సాధించాలని సూచించారు. అభ్యంతరాలు పరిష్కారానికి గడువులు విధిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. సర్వే నెంబర్లు వారిగా రిజిస్ట్రేషన్ విలువలను గణించాలని అదేవిధంగా అలైన్మెంట్లో ఉన్న నిర్మాణాల విలువలను రహదారులు భవనాలశాఖ ఇంజనీర్ల తో గణించాలని ఉద్యాన చెట్లను ఉద్యాన శాఖ అధికారులద్వారా విలువలు గణించి నష్టపరిహారాలను చెల్లించాలని ఆదేశించారు. శివకోడు వద్ద లాకులు దెబ్బతినకుండా అలైన్మెంట్‌ను మార్పులు చేయాలని సూచించారు. అదేవిధంగా గెద్దాడ వద్ద బరిల్ గ్రౌండ్‌కు ప్రహరీ గోడ, అప్రోచ్ రోడ్డుకు అంచనాలు రూపొందించాలన్నారు. కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్‌కు సంబంధించి కోటిపల్లి-భట్నవిల్లి వరకు అవార్డు పాస్ అయిందని భూములను రైల్వే శాఖకు స్వాధీన పరచాలని ఆదేశించారు. అదేవిధంగా అయినవిల్లి వద్ద 13కిలో మీటర్లు రైల్వే లైన్ స్థలాలను రైల్వే శాఖకు స్వాధీన పరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భట్నవిల్లి-పేరూరు రైలు మార్గానికి సరిహద్దులు రైల్వే ఇంజనీర్లు సర్వేయర్ల సహకారంతో ఏర్పాటు చేయాలని, గుడిమేల్లంకలలో రైలు మార్గం ఏర్పాటుకు భూసే కరణ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, ఆర్డీవోలు కే మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ భానో, జాతీయ రహదారులు పీడీ సాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా మహిళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - సీతానగరం: మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని ఏ పిఎం జిలానీ అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల మండల సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో ఏపిఎం జిలానీ ఆధ్వర్యంలో ఎస్ఐడిబిఐ శ్రీనివాస్, డిపిఎం హేమంత్ ముఖ్య అతిథులుగా ఏపిఎమ్, సీసీ, విఓఏలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పి డీ డి అర్ డి ఏ ఎస్ ఈ ఆర్ పి ఆదేశాలు మేరకు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దలనే ఉద్దేశ్యంతో మండలానికి 230 మందికి రుణాలు ఇప్పించి జీవనోపాధి అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ఆదాయం పెంచాలని చెప్పారు. అందుకు జిల్లాలో 4130 టార్గెట్ ఇచ్చారని అన్నారు. దీనిలో లక్ష నుండి 10 లక్షలు వరకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిలో ముద్ర విశ్వ కర్మ, ఉమెన్ లెడ్ వంటి ద్వారా రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే స్కీమ్‌ను బట్టి 35 శాతం సబ్సిడీ ఉందన్నారు. జిల్లాలో 18 మండలాల్లో 26 నాటికి శిక్షణ పూర్తి చేయాలని చెప్పారు. మండలాలకు ఇచ్చిన టార్గెట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి హరిబాబు, లక్ష్మి, వెంకట లక్ష్మీ, మండల బ్యాంక్ మేనేజర్, డి అర్ పి మాధవి, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విశ్వవిద్యాలయంలో యుఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ -2024

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయం యూఎస్ఎ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024 శుక్రవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ ఈవెంట్ యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు అమూల్యమైన వేదికను అందించింది. ప్రతిష్టాత్మకమైన అమెరికన్ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో, ఈ ఫెయిర్‌కు ప్రాంతం అంతటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యావేత్తలు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. తుల్సా విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఖచీ), వెబ్‌స్టర్ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ అలబామా, మిడిల్ టేనస్సీ స్టేట్ యూనివర్సిటీ, యూనివర్శిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్, ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,రూజ్‌వెల్ట్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు తమ సంబంధిత సంస్థలు, విద్యా కార్యక్రమాలు, స్కాలర్‌షిప్‌లు, దరఖాస్తు విధానాలు, క్యాంపస్ జీవితం గురించి సమగ్ర సమాచారాన్ని అందించారు. విద్యార్థులకు ఉన్నత విద్యా రుణాలపై అవగాహన కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకుల ప్రతినిధులు ఎడ్యుకేషనల్ ఫెయిర్‌లో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ విద్య అభ్యసించాలనే విద్యార్థులకు అవగాహన కొరకు ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2024 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, ప్రిన్సిపల్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ ఎ రమేష్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పిఎస్ రంజిత్, మరియు ఇంటర్నేషనల్ రిలేషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ మహ్మద్ తాజ్ పాల్గొన్నారు. ఈ రకమైన ఫెయిర్ విద్యార్థులకు మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి వివిధ రంగాలలో వారి పరిజ్ఞానాన్ని విస్తృతం చేయడానికి దోహదపడుతుందని ఉద్ఘాటించారు.

ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా: మణికంఠ నవీన్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఈజిప్ట్ దేశంలోని పోర్టు సైడ్‌లో ఈనెల 9 నుంచి 13వరకు జరిగిన యూఐపీఎం 2024 బయాథ్/ ట్రైథల్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ జట్టులో రాజమహేంద్రవరానికి చెందిన వరద మణికంఠ నవీన్ ఒకరిగా ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో నవీన్‌తో పాటు అతడి తల్లితండ్రులు వరదా ఈశ్వరరావు, హారిక వెల్లడిరచారు. నవీన్ మాట్లాడుతూ తాను యానాంలో ఉన్న నల్లం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నానని, అక్కడే ఉన్న సాయి అకాడమీలో స్విమ్మింగ్, రన్నింగ్, షూటింగ్‌లో శిక్షణ పొందానని తెలిపారు. తన కోచ్ గ్రంథి రవితేజ తన ప్రతిభతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రోత్సహించడంతో పాటు ఈజిప్టు తీసుకుని వెళ్లి పోటీల్లో పాల్గొనేలా అన్ని విధాలుగా సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతో అండర్-17 కేటగిరిలో తమ జట్టు కాంస్య పతకం సాధించడానికి దోహదపడిరదన్నారు. బయాథ్లే ఈవెంట్‌లో ముందుగా 1200 మీటర్ల పరుగు, తర్వాత 200 మీటర్లు ఈత, 1200 మీటర్ల పరుగు పోటీల్లో భారత్ జట్టు కాంస్య పతకాన్ని సాధించిందన్నాడు. ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో తాను పలు పోటీల్లో పాల్గొని 15కి పైగా మెడళ్లు సాధించానని, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపుతున్నానని వివరించాడు. త్వరలో జరిగే ఏషియన్ గేమ్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాలనేది తన కోరిక అని దానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తే మరింత కష్టపడి పతకం సాధించేందుకు కృషిచేస్తానని పేర్కొన్నాడు. తల్లితండ్రులు మాట్లాడుతూ 4వ తరగతి నుంచి స్విమ్మింగ్‌లో ప్రతిభ చూపుతుండటంతో తమ కుమారుడ్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో యానాం సాయి అకాడమీలో చేర్పించామని, అక్కడ కోచ్ ఉదయకుమార్ ప్రోత్సాహంతో స్విమ్మింగ్‌తో పాటు రన్నింగ్, షూటింగ్‌లో ప్రతిభ ప్రదర్శించాడని, ఈజిప్టులో జరిగిన పోటీల్లో కాంస్య పతకం గెలవడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి తదితరులను కలిసి తమ కుమారుడికి ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

'ఇండస్ట్రీ 4.0' పై సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టీయూకే ప్రాంగణంలో సెనేట్ హాలులో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లోని కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఏఐ&ఎంఎల్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ 4.0" అను అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి కోటేశ్వరరావు, రీసోర్స్‌పర్సన్స్‌గా విశాఖపట్నం ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌లోని మెకట్రానిక్స్ విభాగాధిపతి డా కె మురళీకృష్ణ, ఫైటెక్ ఎంబెడెడ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా బి వల్లభ్‌రావు, అతిథులుగా యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు, సిఎస్ఈ ఇన్‌ఛార్జి విభాగాధిపతి డా ఏ కరుణలు వేదికనలంకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుతం ఆదరణలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటి, డేటా సైన్స్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, ఆగ్యుమెంటెడ్ రియాల్టీ (ఏఆర్), వర్చువల్ రియాల్టీ (విఆర్) తదితర కోర్సులు పరిశ్రమలకు అనుగుణంగా అధ్యాపకులు ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఆధునిక సాంకేతిక అంశాలపై వృత్తిపరమైన అవగాహన పొందాలన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల ప్రస్తావించిన ఇండస్ట్రీ రెడీ కోర్సులకు సంబంధించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నందుకు ఎఫ్‌డిపి కో-ఆర్డినేటర్లను అభినందించడం జరిగిందన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యాసంస్థ మరియు పరిశ్రమల అనుసంధానం ద్వారా విద్యార్థులకు బోధన, అభ్యాసన పద్ధతులను ప్రయోగాత్మకంగా వివరించేందుకు వీలు కలుగుతుందన్నారు. రీసోర్స్‌పర్సన్స్‌గా పాల్గొన్న డా కె మురళీకృష్ణ, డా బి వల్లభ్‌రావులు పరిశ్రమలలో అనుసరించే పలు సాంకేతికత పద్ధతులను, డ్రోన్ టెక్నాలజీ, పరిశ్రమల సుస్థిరాభివృద్ధి కోసం విద్యాసంస్థ మరియు పరిశ్రమల అనుసంధానంపై అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, యుసిఇకె అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు సమాజానికి ఎంతో అవసరం

విశాలాంధ్ర, కడియం : పోలీసుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన కడియం పోలీసు స్టేషన్‌లోని పోలీసులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కడియం సీఐ ఎ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఎమ్ఆర్ మూర్తి పాల్గొని వైద్య సేవలందించారు. అందరికీ రక్తపరీక్షలు, ఈసీజీ పరీక్షలు, బీపీ నిర్వహించి నేడు పని ఒత్తిడి వలన వచ్చే రుగ్మతల గురించి, అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ దేవానందం, మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు, సీహెచ్ఎస్పీ కామరాజు, పి సత్యనారాయణ, ఆర్వీ డయాగ్నోస్టిక్ రాము, భవానీ డయాగ్నోస్టిక్ లాబ్ శ్రీకర్‌లు సహాయ సహకారాలు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి 'స్నేహ హస్తం'

విశాలాంధ్ర - సామర్లకోట : రైల్వే ఉద్యోగుల సమస్యలు పని ప్రదేశంలోనే పరిష్కరించేందుకు రైల్వే శాఖ "స్నేహ హస్తం" అవుట్ రీచ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఆనంద్ కట్టా అన్నారు. సామర్లకోట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఆనంద్ కట్టా ఆధ్వర్యంలో 'స్నేహ హస్తం' ఔట్‌రీచ్ క్యాంప్ నిర్వహించారు. రైల్వే ఉద్యోగులు, రైల్వే పెన్షనర్ల ఫిర్యాదులను పని ప్రదేశంలో పరిష్కరించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ శిబిరంలో 150 కంటే ఎక్కువ ఫిర్యాదులు నమోదు అయినట్టు ఆయన చెప్పారు. మొత్తం ఫిర్యాదుల్లో హెచ్ఆర్ఎంఎస్, ఎన్పిఎస్, యుఎంఐడికి సంబంధించిన 120 ఫిర్యాదులు రాగా వాటిని వెంటనే అక్కడికక్కడే పరిష్కరించినట్టు ఆనంద్ చెప్పారు.

లోపభూయిష్టంతో ఉచిత ఇసుక : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-తణుకు: కూటమి ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం లోపభూయిష్టంగా ఉందని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక దుర్భర దారిద్య పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో ఇసుక కోసం స్లాట్ బుక్ చేసుకుందామంటే నో స్టాక్ అని వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెబ్ సైట్లో ఒక ప్రక్క ఉన్నదని చూపిస్తోంది, నెక్స్ట్ స్టెప్ కు వెళితే నో స్టాక్ అని వస్తుందని మండిపడ్డారు. నూతన మద్యం విధానం పేరుతో ఆర్భాటంగా ఏర్పాటుచేసిన మద్యం షాపులలో, ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్ముతున్నారని ఆరోపించారు. గోదావరి జిల్లాలలో కొన్ని షాప్‌లు దక్కించుకున్న ఇతరులను స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోకుండా కూటమి నాయకులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ రెండు పథకాలను పర్యవేక్షించి, ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చేయాలన్నారు. మద్యం అమ్మకాలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కాట్రేనికోన : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తోందని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే కాట్రేనికోన మండల గ్రామాల్లో ఉపాధి హామీ కింద అనేక అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే వివేకానంద, బీసీ నాయకులు గుత్తులు సాయి, ఆకాశం శ్రీను, చెల్లి అశోక్, రంబాల రమేష్, శీలం సూర్యనారాయణ, సుధా నాగభూషణం, ఎంపీడీవో వెంకటాచలం, విత్తనాల వెంకటరమణ, దాట్ల పవన్, వెంట్రు సుధీర్, కంచర్ల కృష్ణ, బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో ర్యాగింగ్ చట్టరీత్యా నేరం : డీఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : కళాశాలలో ర్యాగింగ్ చేయడం అనేది ఒక సామాజిక రుగ్మతగా తయారైందని, ఆ సమయంలో ర్యాగింగ్‌కు గురయ్యే విద్యార్థినీ విద్యార్థులు మనోభావాలను సైతం పరిగణలోకి తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేయడం చట్టరీత్యా నేరమని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ హితవు పలికారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై శుక్రవారం డీఎస్పీ ఆధ్వర్యంలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా ఎస్సై కాంతి ప్రియలు ఏలూరు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్, సోషల్ మీడియా వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రావణ్ మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ అనేది ఒక సామాజిక రుగ్మతగా తయారైందని అన్నారు. చదువుకునే రోజుల్లో సరదాగా చేసే ర్యాగింగ్ వల్ల ఎదుటివారి మనోభావాలకు భంగం కలిగి ఎంతో మనోవేదన చెందుతూ కొన్ని సందర్భాలలో ఆత్మహత్యలు చేసుకున్న విషయాలను గమనించిన ప్రభుత్వాలు ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. పోలీస్ కేసులలో ఉంటే విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తు అంధకారం అవుతుందని విదేశాల ప్రయాణాలకు, పాస్పోర్ట్ వెరిఫికేషన్ కు ఆటంకాలు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మెడికల్ కళాశాల .డా. ఎం.శశిధర్, ఎండీ మైక్రో బయాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాస్కర, ఎండి, ఫోరెన్సిక్ మెడిసిన్, వైస్ ప్రిన్సిపాల్ అడ్మిన్ డాక్టర్ పి.సత్యనారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్, మెడికల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సభలు సద్వినియోగం చేసుకోండి : జేసీ

విశాలాంధ్ర-కాళ్ళ: రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాళ్ళ మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుంచి 30 వరకు జరగనున్న రెవెన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తహసీల్దారు జి.సుందర్ సింగ్,మండల సర్వే ఎం.ప్రవీణ్ కుమార్,ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో,గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక భూమిక

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పోలీస్ కేసుల దర్యాప్తుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక భూమిక పోషిస్తూ నేరాల అదుపునకు ఎంతగానో దోహదపడుతుందని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (ఎంహెచ్ఏ) గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లపై ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు ప్యానెల్ స్పీకర్‌గా ఆహ్వానం అందుకున్న ఎస్పీ కిషోర్ ఈ మేరకు సదస్సుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ పోలీసుల నేర పరిశోధనల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు. కేసుల దర్యాప్తు సమయాలలో లీగల్ డాక్యుమెంటేషన్ సిస్టమ్స్, ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో నేరస్థుల గుర్తింపులో ఏలూరు పోలీసులు ఉపయోగిస్తున్న సాధనాలను

పరిచయం చేశారు. ఏఐ విధానం దర్యాప్తులో ఉన్న కేసులలో అనుమానితులను గుర్తించడానికి ఎంత గానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఏ ప్రత్యేక కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు, భారతదేశం అంతటా ఉన్న సీనియర్ అధికారులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలంలోని వివిధ గ్రామాలలో జిల్లా కలక్టర్, అమలాపురం వారి ఆదేశముల మేరకు, 'రెవెన్యూ సదస్సులు భూమి సంబంధిత సమస్యలు' కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలంలో 19 నుంచి నవంబర్ 2 వరకు గ్రామ సభలు గ్రామ పంచాయితీలు కార్యాలయముల యందు షెడ్యూల్ మేరకు రోజు ఉదయం 10.00 గంటలకు గ్రామ సభ నిర్వహించి, అర్జీలను స్వీకరించి ప్రణాళికా బద్ధముగా తగు పరిష్కార చర్యలు చేపట్టుటకు ఆత్రేయపురం, ఉచ్చిలి, పులిదిండి, వసంతవాడ, కట్టుంగ, వెలిచేరు, రాజవరం, మెర్లపాలెం, నార్కేడ్మిల్లి, పేరవరం, లొల్ల, అంకంపాలెం, ఉత్తర్పులలో తెలిపిన విధంగా సిబ్బందిని కేటాయిస్తూ గ్రామ సభలు నిర్వహించి. సచివాలయం సిబ్బంది అందరూ మీకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలను సజావుగా నిర్వహించి రికార్డు సక్రమముగా , అర్జీలను పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. మినిట్ కాపీలను, ఫోటోగ్రాఫ్‌లను కార్యాలయ మునకు అందించవలసినదిగా మండలం తహసీల్దార్ టి రాజేశ్వరరావు తెలిపారు.

కరప మండలంలో...

విశాలాంధ్ర-కరప : కరప మండలంలో శనివారం నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభించుట జరుగుతుందని తహసీల్దార్ ఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. పాతర్లగడ్డ గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులు షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తామని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సుల్లో భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా కొత్త పాస్ పుస్తకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో గ్రామాభివృద్ధి జరగలేదు

విశాలాంధ్ర - పిఠాపురం : గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పిఠా పురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని గ్రామాల అభివృద్ధికి వేలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పిఠా పురం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనిలో భాగంగా పిఠాపురం మండలం పాత కందరాడ, కొత్త కందరాడ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కొబ్బరికాయలు కొట్టి, శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో పిఠాపురం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సూరాజు, సర్పంచ్ సైతన నాగభారతి, ఎంపీటీసీ పిల్లా సునీత, పిఠాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి డాక్టర్ బుర్రా వెంకట కృష్ణంరాజు పాల్గొన్నారు.